19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 14 జూన్ 2025 | పేజీలు : 8

## మొహర్రంకు నిధులు విడుదల చేయాలి

- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పైసా నిధులివ్వలేదు
- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**చురకలు ప్రతినిధి హైదరాబాద్ , జూన్ 13 :** షియా ముస్లింలకు అత్యంత పవిత్ర మైన మొహర్రం కు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో శుక్రవారం ఫోన్ లో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం 2023లో మొహర్రం నిర్వహణకు నిధులు విడుదల చేసిందని, ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క పైసా కూడా నిధులు ఇవ్వలేదని తెలిపారు. మొహర్రం కు ఏనుగుపై ఊరేగింపు తీయడం షియా ముస్లింల సంప్రదాయమని గుర్తు చేశారు. 2024లో ఏనుగుపై ఊరేగింపు నిర్వహించేందుకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని.. ఇది షియా ముస్లింల మనసులను గాయపరిచిందని

2లో

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం....

- రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- 1000 అదనపు ఇందిరమ్మ ఇండ్లు బఫర్ జాబితా కింద లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు
- పెద్దపల్లి జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్ని లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా , జూన్ 13 :** పార్టీలు రాజకీయాల కతీతంగా పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు , ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు, లతో కలిసి పెద్దపల్లి జిల్లాలో పర్యటించి ఎలిగేడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన పోలీసు స్టేషన్ కార్యాలయం, సమీకృత కలెక్టరేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద ఏర్పాటుచేసిన మహిళా పోలీస్ స్టేషన్ లను ప్రారంభించారు. పెద్దపల్లి పట్టణంలో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం చందపల్లి రాంపల్లి గ్రామంలో నిర్మించిన 466 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.చందన్ పల్లి గ్రామంలో నిర్వహించిన బహిరంగ సభలో మంత్రి



పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ప్రజలతో సత్సంబంధాలు ఉంటూ సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు పెద్దపెల్లి ఎమ్మెల్యే మాత్రమేనని అన్నారు. సన్న బియ్యం లో పురుగులు ఉన్నాయని కొందరు రాజకీయాల కోసం తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ప్రజలు అటువంటివారిని ఇసడించు కుంటున్నారని మంత్రి పేర్కొన్నారు.గత పాలకుల హయాంలో పేదల కోసం ఇల్లు నిర్మించ లేదని వారి కోసం మాత్రం పెద్ద పెద్ద భవనాలు కట్టుకున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో 4 లక్షల 50 వేల ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే 3 సంవత్సరాలలో మొత్తం 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు.రాజకీయాలకతీతంగా నిరు పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చే చేశామని, రాబోయే 3 సంవత్సరాలలో మరో మూడు విడతలుగా ఇండ్లు ఇస్తామని అన్నారు. కక్ష సాధింపు చర్యలకు తమ ప్రభుత్వం దూరంగా ఉంటుందని గత ప్రభుత్వం ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లు మార్చకుండా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మౌలిక వసతులు కల్పించి అందిస్తున్నామని అన్నారు.గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్రమే లబ్ధి పొందారని, అనేక మంది రైతులకు కన్నీళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్రజల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తులు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు.రైతన్నలకు 21 వేలకోట్ల రుణమాఫీ ఏకకాలంలో చేశామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందిస్తుందని, గతం కంటే ఎక్కువగా పెట్టుబడి సహాయం రైతు భరోసా క్రింద 12000 ఎకరానికి

2లో

## ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :**

ప్రజల సహకారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 9వ వార్డులో రూ.11 లక్షలతో నిర్మిస్తున్న సిసి డ్రైనేజి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలోని నాణ్యతతో కూడిన పనులు జరుగుతున్నాయని, జగిత్యాల పట్టణాభివృద్ధికి సీఎం రేవంత్రెడ్డి రూ.70 కోట్ల ప్రత్యేక నిధులను మంజూరు చేశారని, రూ.50 కోట్లను పట్టణాభివృద్ధికి, రూ.20కోట్లు మున్సిపల్ విలీనమైన ప్రాంతాల అభివృద్ధి కేటాయించారన్నారు. పట్టణ



ప్రజలు లేఅవుట్ ప్రకారం నిర్మాణాలను చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, మాజీ చైర్మన్లు ఆడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం, నాయకులు గోలి శ్రీనివాస్, శ్రీలత రామ్మోహన్, డిఈ నాగేశ్వర్, నాయకులు సాగర్రావు, సత్యంరావు, రఘుపతి, నరేష్, బాలే శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలి

- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి
- జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ బీర్ పూర్, జూన్ 13 :** ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.శుక్రవారం వార్షిక తనిఖీ లో భాగంగా సారంగా పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు.ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని ,బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌ను సంప్రదించ వచ్చన్నారు.నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు.పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు.నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు,ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ పై చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు.పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందన్నారు.ఈ సందర్భంగా పెండింగ్ లో ఉన్న కేసులపై రివ్యూ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని కేసుల నమోదు, శాంతిభద్రతల పరిరక్షణకు సంబంధించిన వివరాలని అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో 5ఎస్ అమలు చేసిన తీరును,

2లో

## నూతన కార్యవర్గం ఎన్నిక



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 13 :** అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జిల్లా అధ్యక్షుడు చింతల రాజేశ్వర్ చారి ఆధ్వర్యంలో శుక్రవారం మండల విశ్వబ్రాహ్మణ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మానాల నాగయ్యచారి, ప్రధాన కార్యదర్శిగా కుషన్పల్లి రజనీకాంతాచారి, కోశాధికారిగా సంకోజి చంద్రశేఖర్ చారిలను ఎన్నుకున్నారు. వీరి ఎన్నికపట్ల పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు పడాల నరేష్ చారి, శ్రీకాంతాచారి, దొంతి సుభాష్ చారి, పిప్పోజి నర్సయ్య చారి, పొలాస రాజన్నచారి, సంకోజి రాజేందర్ చారి, సంఘ సభ్యులున్నారు.

## రెవెన్యూ సదస్సుతోనే రైతు సమస్యలు పరిష్కారం



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 13 :** దీర్ఘకాలంగా నెలకొన్న వ్యవసాయ స్థల సమస్యలు రెవెన్యూ సదస్సుతోనే రైతులకు పరిష్కారం అవుతాయని తహసిల్దార్ నాగార్జున్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని గుడేటి రెడ్డి సంఘంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతుల నుండి నేరుగా సమస్యల దరఖాస్తులను తీసుకొని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.ప్రతి ఒక్కరు తమ సమస్యలను క్లుప్తంగా దరఖాస్తు ద్వారా ఆధారాలతో సమర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు దేవదాస్, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి,బాపురపు నర్సయ్య,ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య,షాకీర్, కడకుంట్ల నరేష్,మున్ను తదితరులు పాల్గొన్నారు.

## గజ్జెల కాంతం నియామకం హర్షణీయం

**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్13 :** తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ, అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర చైర్మన్ గజ్జెల కాంతంను తెలంగాణ పిసిసి ప్రధాన కార్యదర్శిగా నియామించడం హర్షణీయమని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అన్నారు. శుక్రవారం కోరుట్లలోని తన కార్యాలయంలో పేట భాస్కర్ పాత్రికేయులతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అంకిత భావంతో పని చేసిన గజ్జెల కాంతంను గుర్తించిన సోనియా గాంధీ అప్పుడే అప్పటి మంత్రి శంకర్రావు ను పక్కన పెట్టి కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి గా టిక్కెట్ ఇచ్చారని ఓటమి పాలైన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రకటించిన నూతన పిసిసి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇచ్చి గౌరవించడం ప్రభుత్వ కేబినెట్ లో స్పీకర్ తో సహా ఐదుగురు దళితులకు అవకాశం కల్పించడం పార్టీకి వున్న చిత్తశుద్ధి అభినందనీయమన్నారు. భవిష్యత్తులో గజ్జల కాంతం మరిన్ని పదవులు పొందాలని తెలంగాణ ఉద్యమంలో ఏ అంశాల సాధనకై పన్నెండు వందల మంది అమరులైనరో అ త్యాగమూర్తుల ఆశయాలను, ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం తో కలిసి అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు సైతం మిగతా ఉద్యమ కారులను గుర్తించాలని పేట భాస్కర్ కోరారు.

## పిసిసి చీఫ్‌ను కలిసిన జువ్వాడి నర్సింగరావు



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 13 :** రాష్ట్ర మంత్రిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావులు శుక్రవారం హైదరాబాదులో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను పిసిసి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేశారు.

## మొహర్రంకు నిధులు విడుదల చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**వివరించారు. ప్రభుత్వం ఈసారి ఇలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని సూచించారు. కేసీఆర్ ప్రభుత్వం ఎంత వైభవంగా, సంప్రదాయ బద్ధంగా మొహర్రం ను నిర్వహించిందో కాంగ్రెస్ ప్రభుత్వం అంతే వైభవంగా మోహర్రం నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పందిస్తూ నిధుల విడుదల అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని, మోహర్రం ను సంప్రదాయబద్ధంగా నిర్వహించేందుకు ఆదేశాలు ఇస్తానని హామీ ఇచ్చారు.

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం....

**మొదటి పేజీ తరువాయి...**

అందిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో నిర్మాణం ప్రారంభించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు లబ్ధిదారులను ఎంపిక చేసి పట్టాలు అందించాలని, బ్యాలెన్స్ పనులు మౌలిక వస్తువుల కల్పనకు అవసరమైన నిధులను మంజూరు చేసి వాటిని పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం 1000 ఇండ్లు బఫర్ క్రింద అదనంగా లబ్ధిదారుల జాబితా సిద్ధం చేయాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు.

**మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ,**

టెయిల్ ఎండ్ ప్రాంతాలకు సాగునీరు అందుతుందంటే పెద్దపల్లి ఎమ్మెల్యే కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు.అర్హత ఉండి ఇండ్లు రానివారు ఎవరు ఆందోళన చెందవద్దని, రాబోయే దశలలో మరిన్ని ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు.గత ప్రభుత్వం మధ్యలో వదిలిపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా 7 కోట్ల రూపాయలతో త్రాగు నీరు,సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేసామని చెప్పారు.మహిళలకు బస్సుల లో ఉచిత ప్రయాణం,200 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇండియా గురుకులాల నిర్మాణం, ఆరోగ్యశ్రీ పరిధి 10 లక్షలకు పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, సన్న రకం బియ్యం సరఫరా వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,2023 ఎన్నికల కంటే ముందే 450 మంది లబ్ధిదారులను డబుల్ బెడ్ రూమ్ ఇంట్లో కోసం నిర్ణయించామని, అక్కడ మౌలిక సదుపాయాలు లేని కారణంగా గత 18 నెలల కాలంగా లబ్ధిదారులు ఇండ్లలో వెళ్లలేకపోయారని, ప్రభుత్వ ఆదేశాల మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద డి.ఎం.ఎఫ్.టి, అమృత్ పథకాల కింద నిధులను వినియోగించుకొని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించామని అన్నారు.రామగుండం పట్టణంలో కూడా 650 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కోసం సిద్ధంగా ఉన్నాయని, అక్కడ మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయని మరో రెండు నెలల కాలంలో వాటిని పూర్తి చేసి మంత్రి సమయం తీసుకొని పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఓదెల, శ్రీరాంపూర్ మండలాలలో కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పన పనులు జరుగుతున్నాయని వాటిని పూర్తి చేసిన వెంటనే అందిస్తామని అన్నారు.పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు మాట్లాడుతూ,4.5 కోట్లతో సమీకృత మార్కెట్ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు.గతంలో ఎన్నికల ముందు హడావుడిగాపూర్తి కాని ఇండ్లకు,కరెంట్ స్ట్రీట్ లైట్ రోడ్లు, త్రాగు నీరు,డ్రైనేజీ వ్యవస్థ అంటే మౌలిక సదుపాయాలు లేకుండానే లబ్ధిదారులను ఎంపిక చేశారని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన పనులు కల్పించి 466 ఇండ్లు పంపిణీ చేస్తున్న మని అన్నారు.రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్, ఎలిగేడు మండలంలో పోలీస్ స్టేషన్‌లను నేడు ప్రారంభించుకున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 82 కోట్ల రూపాయలతో బైపాస్ రోడ్డు నిర్మాణ పనులకు టెండర్లు పూర్తయ్యాయని, 52 కోట్లతో 100 పడకల ఆసుపత్రి భవనం నిర్మిస్తున్నామని, ఇప్పటివరకు 34 పిల్లర్ల పని జరిగిందని అన్నారు. పెద్దపల్లి బస్ డిపో కల ప్రజా ప్రభుత్వం సాకారం చేసిందని, రాబోయే సంక్రాంతి నాటికి బస్ డిపో పూర్తవుతుందని అన్నారు.నేడు ప్రభుత్వ ఆసుపత్రులలో గణనీయంగా ప్రసవాలు జర్గుతున్నాయని, శిశువులకు ఉండే ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం డి.ఈ.ఐ.సి ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు 20 మంది చిన్నారులకు చికిత్స అందించాలని అన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల కంటే మెరుగ్గా ప్రభుత్వ ఆసుపత్రి పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నివారణే లక్ష్యంగా పని చేయాలి

**మొదటి పేజీ తరువాయి...**విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు.రికార్డ్ రూమ్, రైటర్ రూమ్ తదితర అన్నివిభాగాలు తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఉండాలని సూచించారు.పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి అధికారులకు సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు.సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టి కి తీసుకొని రావాలని సూచించారు. ముందుగా 1993 సంవత్సరంలో సారంగాపూర్ మండలం బట్టపల్లి పోతార, నేరెళ్ల మధ్యదారిలో రోడ్డుపై మావోయిస్టులు అమర్చిన మందు పాత్ర పేలి అమరుడైన కానిస్టేబుల్ రాజయ్య విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ సారంగాపూర్ ఎస్ఐలు దత్తాద్రి, సదాకర్, కుమారస్వామి, సుధీర్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

### చాడ శ్రీధర్ రెడ్డి కుటుంబాన్ని

## పరామర్శించిన కొత్తగూడెం ఎమ్మెల్యే



చురకలు విలేఖరి చిగురుమామిడి జూన్ 13 : సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డిని పరామర్శించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.సిపిఐ సీనియర్ నాయకురాలు,రేకొండ మాజీ ఎంపీటీసీ చాడ శోభ గురువారం మృతి చెందడంతో శుక్రవారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి తో కలిసి రేకొండ గ్రామానికి వచ్చి సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు,సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.శోభ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ మానవ జీవితంలో జనన, మరణాలు సహజమైనప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచేవారు కొందరే ఉంటారు అలాంటి వారిలో చాడ శోభ ఒకరని,రేకొండ గ్రామ ఎంపీటీసీగా పనిచేసి, ప్రజల మన్ననలు పొందారని, ఆమె భర్త ప్రభాకర్ రెడ్డి కూడా ఎంపీపీగా మండల అభివృద్ధి కోసం, పార్టీ బలోపేతం కోసం పనిచేశారని ఆయన అడుగుజాడల్లో నడిచి ప్రజలకు,పార్టీకి సేవలందించి అందరి మనసులో చెరగని ముద్ర వేసుకున్న శోభ అనారోగ్యంతో మృతి చెందడం అత్యంత బాధాకరమని, శోభ, ప్రభాకర్ రెడ్డిల ఆశయాలను కొనసాగించడానికి పార్టీ శ్రేణులు కృషి చేయాలని సాంబశివరావు పిలుపునిచ్చారు.వారి కుటుంబంలో పెద్ద కుమారుడైన శ్రీధర్ రెడ్డి కూడా పార్టీలో జిల్లా కౌన్సిల్ సభ్యులుగా,సింగిల్ విండో డైరెక్టర్ గా పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేయడం అభినందనీ యమని, ఇలాంటి కుటుంబంలో శోభ మృతి అత్యంత బాధాకరమని,ఆమె మృతి పట్ల పార్టీ రాష్ట్ర సమితి వైపు నుండి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండదండగా ఉంటుందని సాంబశివరావు తెలిపారు. పరామర్శించిన వారిలో సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,రాష్ట్ర కౌన్సిల్ పొనగంటి కేదారి,మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, గూడెం లక్ష్మీ,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్, బూడిద సదాశివ,కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తేరాల సత్యనారాయణ, కసిరెడ్డి మణికంఠ రెడ్డి,పైడిపల్లి రాజు, న్యాల పట్ల రాజు,నాయకులు మండల కొము రయ్య,నీల వెంకన్న, మొగిలి ఓదెలు, విలాసాగరం అంజయ్య,సమ్మయ్య తదితరులు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 13 :** జగిత్యాల జిల్లా ఉమ్మడి వెల్గటూర్ మండలం అంబారిపేట, మొక్కట్రావ్ పేట,ముత్తునూరు, రాం నూర్ గ్రామాలలో మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీఓ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపికజితేందర్ రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం 94 మంది లబ్ధిదారు లకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా లబ్ధిదారులు మంత్రి అడ్లూరి కి ప్రభుత్వానికి కృతజ్ఞతలు



తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ ఈ గౌతమి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ మెరుగు మురళీ గౌడ్, వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనుగోటి రాంమోహన్ రావు,మాజీ ఎంపీటీసీ అనుమాల మంజుల,మాజీ ఉపసర్పంచ్ లు గుండాటి సందీప్ రెడ్డి,సింగతి వెంకటస్వామి,యూత్ కాంగ్రెస్ జిల్లా సెక్రటరీ గండ్ర శ్రీకాంత్ రావు, యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పూదరి రమేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహేందర్ రెడ్డి,పోలోజు శ్రీనివాస్,సింగతి శ్రీనివాస్,కూస లక్ష్మణ్,గాజుల విజయ్,గుర్రాల శ్రవణ్ రెడ్డి,బోడకుంటి రాజయ్య బైరం రెడ్డి, మన్నె జితేందర్, గెల్లు శ్రీనివాస్, దావుల శషి, మ్యకల పోషయ్య, ముచ్చర్ల కొమురయ్య,దుర్గయ్య,లక్ష్మణ్, మేడి మల్లేష్,శ్రీరాముల గంగయ్య,పొట్ల శంకరయ్య, పోషమల్లు,తనుగుల సత్తయ్య, ఆరెల్లి శ్రీహరి,ఎలుక నాగమల్లు రవి, రాకేష్, గ్రామ పంచాయతీ సెక్రెటరీలు,ఇందిరమ్మ కమిటీ మెంబర్స్,ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు సీఎంకు కృతజ్ఞతలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 13 :** మాదిగ సామాజికవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శుక్రవారం తన నివాసంలో కలిసి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ తోపాటు మాదిగ సామాజిక వర్గ ఎమ్మెల్యే లు కృతజ్ఞతలు తెలిపారు.సీఎం కు పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# సహజ వ్యవసాయంపైన అవగాహన సదస్సు

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (13) :** సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ (ఎన్ ఎం ఎన్ యఫ్) పైన రైతులకి అవగాహన సదస్సు డబ్బా గ్రామంలో నిర్వహిం చడం జరిగింది. ఇందులో భాగంగా సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించేం దుకు ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలం లో డబ్బా గ్రామని ఎంచుకోని శుక్రవారం అవగా హన కల్పించారు ఈ సందర్భంగా ఎఓ ఆకు రాజ్ కుమార్ మాట్లాడుతూ పంటల సాగు కోసం రైతులు అధికంగా రసాయన ఎరువులు పురుగులు మందులు వాడుతున్నారు,కావున వీటి పైన రైతు ఆధార పడటాన్ని తగ్గించి, రైతుల పంట పెట్టుబడిన్ని తగ్గించడం, గో మూత్రం,ఆవు పేడతో సహజంగా తయారు అయ్యే బీజమృతం, జీవామృతం వంటి వాటిని వాడి నేల సారాన్ని పెంపొందించి నేల యొక్క సహజ స్థితిని పెంపొందించడం, రసాయన అవశేషాలు లేకుండా ఆహారాన్ని పొందడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని రైతులకి తెలియచేయడం జరిగింది. డబ్బా గ్రామం పైలాట్ గ్రామంగా ఎంపిక కాబడింది కావున రైతులు తమకు ఉన్న



వ్యవసాయ భూమిలో ఒక ఎకరం సహజ వ్యవసాయం చేయడానికి ముందుకి రావాల్సిందిగా కోరడం జరిగింది.ఈకార్యక్రమం లో మాజీ సర్పంచ్ లింగపెల్లీ గంగాధర్,మాజీ ఎంపిటిసి శాంతి జీవన్ ,ఎఇఓ లు సాయికృప, వినోద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల ఉపకారణాలకు దరఖాస్తు చేసుకోండి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్ జూన్ 13 :** ప్రభుత్వం నుండి మంజూరు చేయబడే ట్రైసైకిల్స్,బ్యాటరీ సైకిల్స్,స్కూటిస్,ల్యాప్ టాప్స్,ట్యాబ్స్,మొబైల్స్ వంటి తదితర ఉపకరణాల కొరకు ఈ నెల 7 నుండి 18 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు లు స్వీకరించడం జరుగుతుందని ధర్మపురి నియోజకవర్గంలోని అర్హులైన వికలాం గులు వెంటనే దరఖాస్థులు చేసుకోవాలని సంబంధిత మంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.అర్హత ఉన్న వికలాంగుల కు ఒక్కొక్కరి కి ఒకే ఉపకరణం మాత్రమే అందజేయడం జరుగుతుందని ప్రకటలో పేర్కొన్నారు.

# రాష్ట్ర మంత్రి అడ్లూరిని కలిసిన మందకృష్ణ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 13 :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ ను పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరికి మంత్రి పదవి



దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

# క్రీడా పాఠశాల2025-26 ప్రవేశానికి విద్యార్థుల ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## ఇబ్రహింపట్నం మండల విద్యాధికారి బండారి మధు

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (13) :** క్రీడా పాఠశాల2025-26 ప్రవేశానికి విద్యార్థుల ఎంపికకు దరకాస్తు చేసుకోవాలనీ జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల విధ్యదికారి బండారి మధు తెలిపారు.ఈసందర్భం గా శుక్రవారం ఎంఇఓ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో 2025 -26 విద్యా సంవత్సరానికి 4వ తరగతి ప్రవేశానికి విద్యార్థిని విద్యార్థుల ఎంపిక గురించి తేదీ 16-06- 2025 నుండి 19- 6- 2025 మధ్య మండల కేంద్రంలో మండల విద్యాధికారి ఆధ్వర్యంలో ఫిజికల్ పరీక్షలు నిర్వహించబడునని , దీనికి ఎంపిక కావడానికి విద్యార్థిని విద్యార్థులు 1- 9- 2016 నుంచి 31- 8- 2017 మధ్య జన్మించి ఉండాలి మరియు టిజి డబ్యు ఎస్ telangana.gov.in లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు చివరి తేదీ 15- 6- 2025 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలి.



ఇట్టి క్రీడా పోటీలకు హాజరగు విద్యార్థినీ, విద్యార్థులు తీసుకురావాల్సిన ధృవ పత్రాలు. 1.ఆధార్ కార్డు 2.ఫోర్త్ క్లాస్ స్టడీ సర్టిఫికెట్ 3. బర్త్ సర్టిఫికెట్ 4.మూడవ తరగతి ప్రోగ్రెస్ రిపోర్ట్ 5.ఐదు పాస్ పోర్టు సైజు ఫోటోలు 6. క్యాస్ట్ సర్టిఫికెట్.ఆన్లైన్లో అప్లై చేసుకున్న టువంటి విద్యార్థిని విద్యార్థులు పైన తెలియజేసినటువంటి ద్రౌపత్రాలను తీసుకుని మండల కేంద్రంలో జరుగు ఫిజికల్ పరీక్షకు తేదీ 16 6 25 నాడు హాజరు కావలసినదిగా ఎంఇఓ మధు తెలిపారు.

# నేవూరి వెంకట్ రెడ్డి బాపు విగ్రహానికి మోక్షం

**-రాజకీయ గురువు విగ్రహాన్ని తయారు చేయించిన శిష్యుడు మాజీ జెడ్పిటిసి వడ్నాల నరసయ్య**

**-కుల సంఘాలతో కమిటీ**

**-స్థల పరిశీలన అనంతరం ఏర్పాటుకు సన్నాహాలు**

**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డి పేట జూన్ 13 :** దివంగత మాజీ సమితి ప్రెసిడెంట్ నేవూరి వెంకట్ రెడ్డి బాపు విగ్రహానికి మోక్షం లభించింది.. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన వెంకట్ రెడ్డి బాపు గ్రామంతో పాటు మండలానికి వివిధ పదవుల్లో ఉండి సేవలను అందించారు. గ్రామానికి నిస్వార్థంగా సేవలు అందించి అనారోగ్యంతో 2014 జూన్ 28న తుది శ్వాస విడిచి ప్రజాసేవలో అసువులు బాశారు.అనంతరం తన విగ్రహాన్ని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలని వివిధ కులాలకు చెందిన సభ్యులు కోరారు. విగ్రహం ఏర్పాటుకు 11 ఏళ్లుగా ప్రయత్నాలు జరుగుతున్నాయి.రాజకీయ గురువు నేవూరి వెంకట్ రెడ్డి విగ్రహాన్ని శిష్యుడు మాజీ జెడ్పిటిసి వడ్నాల నరసయ్య ముందుకు వచ్చి తన సొంత ఖర్చులతో నేవూరి వెంకట్ రెడ్డి బాపు విగ్రహాన్ని మూడు ఫీట్ల ఎత్తుతో రాజస్థాన్లో ఓ ప్రముఖ కళాకారుని దగ్గర నల్లరాతితో విగ్రహాన్ని తయారు చేయించారు. ఒకటి రెండు రోజుల్లో నాయకులతో చర్చించి అన్ని కుల సంఘాల సభ్యుల సూచనలతో ఓ కమిటీ ఏర్పాటు చేసి స్థలాన్ని పరిశీలించి పిల్లర్ నిర్మాణం చేయడం జరుగుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. విగ్రహ ఏర్పాటు పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం

**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (13) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపుర్, యామపుర్, వేములకుర్తి, డబ్బ ,అమ్మకపెట్ తదితర గ్రామలలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలొ భాగంగా ఈరోజు నూతనంగా 1వ తరగతిలో జాయిన్ ఐనా పిల్లలకు మండల విద్యాధికారి



బండారి మధు గారి కరకములచే శుక్రవారం అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.పిల్లలకు ఉచితంగా పలకలు, పుస్తకాలు మరియు యూనిఫామ్స్ మండల విద్యాధికారి బండారి మధు గారు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన ఉచిత విద్య లభిస్తుందని సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత ఏకరూప దుస్తులు ఉచిత నోటు పుస్తకాలు ప్రభుత్వం అందిస్తుందని కావున విద్యార్థులు తల్లిదండ్రులు అందరు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చెప్పించి వారి యొక్క సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలోఆయా పాఠశాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పలు పార్టిల నాయకులు, అంగన్వాడీ టిచర్లు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# దొంగలు దొంగలు కలిసి.. దొంగ పిర్యాదులు..

**-తప్పుడు పిర్యాదులు చేయించిన వారిపై పరువు నష్టం దావా తప్పదు**
**-నక్క రాజలింగును నిండా ముంచేందుకు కుట్రలు చేస్తున్న దోపిడీ దారులు**
**-నిధుల దుర్వినియోగంలో క్రిమినల్ కేసులు తప్పవు**
**-తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపణ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** ప్రజలను,ప్రభుత్వ నిధుల ను దోచుకున్న దొంగలు అంతా కలిసి తనపై తప్పుడు ఆరోపణలతో దొంగ పిర్యాదులు చేయించారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఆరోపించారు. శుక్రవారం



ఆయన బుగ్గారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామానికి చెందిన నిరుపేద దళిత వృద్ధుడు నక్క రాజలింగు కు మద్యం త్రాగించి,మాయ మాటలు చెప్పి తప్పుడు,అసత్యపు ఆరోపణలతో గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనపై పిర్యాదు చేయిం చారని ఆయన వివరించారు.బుగ్గారం గ్రామ పంచాయతీ లో జరిగిన భారీ నిధుల దుర్వినియోగం,భూకబ్జాలు, అక్రమ కట్టడాలు,ఇతర అవినీతి, అక్రమాలను బయట పెట్టినందుకే కుట్ర పూరితంగా తనపై తప్పుడు ఆరోపణల తో నక్క రాజలింగును పావుగా వాడుకుంటున్నారని అన్నారు. నక్క రాజలింగుకు జరిగిన అన్యాయంపై చట్టబద్ధంగా, భారత రాజ్యాంగ బద్దంగా ధర్మంగా న్యాయ పోరాటం జరుగు తుందని వివరించారు.ఆ పోరాటంలో ఫలించే విజయం ద్వారా నక్క రాజ లింగు చేకూరేసుమారు రూ.8,40,000 ఎనిమిది లక్షల నలభై వేల రూపాయల లబ్ధిని చెడగొట్టేందుకే ఈ దోపిడీ దారు లు కుట్రలు పన్నారని ఆరోపించారు. ఈ దోపిడీ దొంగల్లోని ఒక వ్యక్తే గతంలో కుట్రతో నక్క రాజలింగు కు చెందిన 14 గుంటల భూమిని అప్పటి రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై రికార్డుల్లో తొలగించి ఇతరుల పేరున నమోదు చేయించి రాజకీయంగా లబ్ధి పొందినట్లు తెలిసిందన్నారు. నేడు కూడా అదే వ్యక్తి నక్క రాజలింగుకు భూమి రికార్డుల్లో నమోదు కాకుండా అడ్డుకునే కుట్రల్లో భాగమే ఈ ఎత్తు గడలు,ఈ తప్పుడు పిర్యాదులు అని పేర్కొన్నారు. నక్క రాజలింగు ఒక్కడే కాకుండా అనేక మంది ఈ దోపిడీ దొంగల అరాచకాల వలన భూమిని రికార్డుల్లో కోల్పోయారని వారందరికీ న్యాయం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. నిజంగా న్యాయం కోరుకునే వారు ఇలాంటి అసత్యపు ఆరోపణలతో తప్పుడు పిర్యాదులు చేయరని, అస్సలు విషయాలు క్షుణ్ణంగా తెలుసుకుని సమ స్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని తెలిపారు.త్వరలోనే ఈ దోపిడీ దారుల, దోపిడీ దొంగల నిజ స్వరూపం కూడా బయట పడబోతుందని,వీరివల్ల ఎంత మందికి, ఎంత నష్టం జరిగిందో... బుగ్గారం గ్రామానికి, గ్రామ ప్రజలకు, పేదలకు, దళితులకు కూడా ఈ దోపిడీ దారుల వలన కలిగిన కష్టాలు, నష్టాలు, నిలిచి పోయిన అభివృద్ధి, వీరు అడ్డుకున్న లబ్ధి, అన్ని వివరాలతో తగిన ఆధారాలతో సహా బయట పెడుతామని చుక్క గంగారెడ్డి తెలిపారు. ప్రజలు అందరినీ, అన్నింటినీ ఎప్పటి కప్పుడు గమనిస్తున్నారని త్వరలోనే ప్రజలే ఈ దోపిడీ దొంగలకు తగిన గుణ పాఠం చెప్పి తీరుతారని చుక్క గంగారెడ్డి హితవు పలికారు.

# ఒక మార్పు అభివృద్ధికి మలుపు

**-100రోజుల ప్రణాళికలో భాగంగా**

**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి , జూన్ 13 :** మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంల లోని మెప్మా బిల్డింగ్ లో మహిళా సంఘ సభ్యులకు మరియు పారిశుద్ధ్య మహిళా కార్మికులకు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఉద్దేశించిన ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.ఈ హెల్త్ క్యాంప్‌ను మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ టి




మోహన్ పర్యవేక్షించగా, వైద్య సిబ్బంది, మెట్ పల్లి మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ టి మోహన్ మాట్లాడుతూ "ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది ప్రజలు తమ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ హెల్త్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తున్నాము," అని కమిషనర్ అన్నారు.

**క్యాంప్‌లో అందించిన సేవలు:**

ఉచిత వైద్య పరీక్షలు: సాధారణ వైద్య పరీక్షలతో పాటు, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించారు. అన్ని రకాల రక్త పరీక్షలు: రక్తహీనత, కొలెస్ట్రాల్, మూత్రపిండాల పనితీరు, కాలేయ పనితీరుతో పాటు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను గుర్తించడానికి అవసరమైన రక్త పరీక్షలు నిర్వహించారు. ఉచిత మందుల పంపిణీ: వైద్యుల సూచనల మేరకు అవసరమైన మందులను రోగులకు ఉచితంగా అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వాణి, డాక్టర్ అంజిత్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,టిఎంసి సోమిడి శివ ముజీబ్, మహిళా సంఘం సభ్యులు పారిశుద్ధ్య మహిళ కార్మికులు మరియు మెడికల్ స్టాఫ్ పాల్గొన్నారు

# రైతులు 'భూభారతి'పై అవగాహన పెంచుకోవాలి

**-తహసిల్దార్ సుజాత**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** రైతులందరు భూభారతి చట్టంపై అవగాహన పెంచుకోవాలని అప్పుడే భూసమస్యలకు పరి ష్కారం లభిస్తుందని ఎల్లారెడ్డిపేట తహసిల్దార్ సుజాత అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ రైతు వేదిక వద్ద కోరుట్ల పేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో భూ సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొొచ్చిందని,ఈ చట్టంతో సమస్యలను మండల స్థాయిలోనే పరిష్కరించుకోవచ్చన్నారు.పెండింగ్‌లో ఉన్న సాదా బైనామాలు సైతం



భూభారతిలో పరిష్కారం చేసుకోవచ్చ న్నారు.ఏఎంసీ చైర్మన్ షేక్ సాబేరా, బేగం బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాట్టి నరసయ్య లు మాట్లాడుతూ రెవిన్యూ అధికారులు మండలంలోని ప్రతీ గ్రామంలో భూభారతి సదస్సులు నిర్వహించి రైతులకు భూసమస్యలపై అవగాహన కల్పించి వచ్చిన దరఖాస్తు లను పరిష్కరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని,ధరణి బూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ధరణి బూతాన్ని బంగాళాఖాతంలో కలిపి కొత్త భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.బొప్పాపూర్ లో జరిగిన భూభారతి కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో మురళీకృష్ణ ఆధ్వర్యంలో సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కోరుట్ల పేట భూభారతి కార్యక్రమంలో ఆర్ఐ శ్రవణ్ వ్యవసాయశాఖ అధికారులు ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి , డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి మేడిపల్లి రవీందర్, నాయకులు గూడ విజయ రెడ్డి, బండారి బాల్రెడ్డి,గొల్లపల్లి మల్లేశం , మూర్తి వెంకటేష్,రవీందర్ గుప్తా, రాజు రెడ్డి,బాబు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వనజీవి రామయ్యను స్ఫూర్తిగా తీసుకోవడం హర్షనీయం

**-మంత్రి అడ్లూరి**



**చురకలు విలేఖరి,వెల్గటూర్, జూన్ 13 :** ఇటీవల మృతి చెందిన పద్మశ్రీ వనజీవి రామయ్య ను స్ఫూర్తి గా తీసుకొని వాశ్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండనరేష్ ప్రజాపతి ఒక సంవత్సరంలోలక్షమొక్కలు నాటాలనే సంకల్పం చేయడం హర్షనీయమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ మంత్రి అడ్లూరిలక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో భాగంగా మంత్రి అధికా రిక నివాసంలో మొదటి మొక్క ను నాటి ప్రారంభించగా, తన స్వంత నియోజక వర్గమైన ధర్మపురి నుండి మొక్కలు నాటే కార్యక్రమాన్ని కొనసాగించాలని నరేష్ ప్రజాపతినిమంత్రికోరారు. కవి గాయకులు మిట్టపల్లి సురేందర్, వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త జిఆర్కే రెడ్డి, గాజుల రవికుమార్ ఎడ్యుజోన్ సీఈఓ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బుక్స్ యూనిఫామ్స్ పంపిణి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 13 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం మొక్కట్రావుపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థు లకు శుక్రవారం యూనిఫామ్స్, బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, తల్లిదండ్రులు తమపిల్లలను ప్రయివేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## విమాన ప్రమాదం బాధాకరం

**-మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబో ద్దిన్ పాషా**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి , జూన్ , 13 :** గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లో జరిగిన విమాన ప్రమాదం బాధాకరమైన విషయం అని మెట్ పల్లి కాంగ్రెస్ పట్టణ మాజీ అధ్యక్షులు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. విమాన ప్రమాద ఘటనలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని.వారి కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం, అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా అందజేయాలని అవసరమైతే వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని కోరారు.

# జాడలేని కాడెద్దులు...!

**-ట్రాక్టర్లు,హార్వెస్టర్లతో వ్యవసాయ పనులు**
**ఖర్చు తక్కువ..సమయం ఆదా**
**-ఆదరణ కోల్పోతున్న ఎడ్ల బండ్లు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (13) :** ఒకప్పుడు దుక్కి దున్నలన్నా..విత్తు విత్తలన్నా.. పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దులు.. ఎద్దుల బండి కావాల్సిందే.వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకం. ప్రస్తుతం ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి.దీంతో కాడెద్దులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. చూద్దామన్నా కానరాని పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామాల్లో ఒకరిద్దరి వద్ద కాడెద్దులు కనబడుతున్నా అవి జ్ఞాపకాలుగా మిగిలిపోతున్నాయి.రైతన్నకు వెన్ను దన్నుగా నిలిచిన ఎద్దులు, బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి.రానురాను అంతరించిపోయే ప్రమాదం లేకపోలేదు.అందుబాటులో ఆధునిక యంత్రాలు ప్రస్తుతం మార్కెట్లో ఆధునిక యంత్రాలు విచ్చలవిడిగా అందుబాటులో ఉన్నాయి.ఎన్నో ప్రైవేట్ కంపనీలు వ్యవసాయానికి అవసరమయ్యే ఆధునిక యంత్రాలను తయారు చేసి మార్కెట్లో అమ్ముతున్నారు.నాగళ్లు, రూటావేటర్, కల్టివేటర్, గోర్రు,గునుక, లెవలింగ్ యంత్రం, హార్వేస్టర్ వంటి ఎన్నో యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. దీంతో వ్యవసాయానికి పనికి వచ్చే యంత్రాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల సహాయంతో పొలం పనులు కొనసాగిస్తారు. యంత్రాలను కొనేవారు పెరిగిపోవడంతో ఎద్దుల నాగలితో దుక్కిదున్నే కాలం కనుమరుగయ్యింది.

**గతంలో భలే గిరాకీ..**

గతంలో వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతులు ఎద్దులు, బండ్లు సిద్ధం చేసుకునేవారు.వాటికి మంచి గిరాకీ ఉండేది.సాగుకు అవసరమైన పనులు చేయించుకునేందుకు రైతులు ఎద్దులు నాగలి ఉన్న వారిని ముందుగానే మాట్లాడుకుని ఈ రోజు మా దగ్గరకు రావా అని అడ్వాన్స్ కూడా ఇచ్చేవారు.దీనితో పాటు కూలీలకు కూడా పనులుండేవి.ఇప్పుడు కేవలం కలుపుతీయడానికి, పురుగు మందులు చల్లడానికి తప్పితే కూలీలకు పనులు ఉండడం లేదని రైతులు చెబుతున్నారు.

**యంత్రాలతో వ్యవసాయ పనులు....**

ప్రస్తుతం వ్యవసాయ పనులకు ట్రాక్టర్లతో కల్టివేటర్,పెద్దనాగలి,గోర్రు ,డోదర్ల తో చదును,విత్తనాలు వేయటం, పంట చెతికి వచ్చిన తర్వాత హరివేష్టర్ తో పంటకోయటం,వరి గడ్డినీ సైతం గడ్డి కట్టే యంత్రాలతో గడ్డినీ సమకూర్చుకోవటం.ప్రతి వ్యవసాయ పనికి వ్వవసాయపనులకు ట్రాలీలను ఉపయోగించడం వ్యవసాయంలో ట్రాక్టర్ కిలకం అయింది.యత్నాలు ఉపయెగించి రైతులు సేద్యం చేస్తున్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**-సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**
**-జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**




**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 13 :** ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం వైద్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ అవరణలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా పురపాలక శాఖలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ కార్మికులకు,ఎస్ హెచ్ జీ,మహిళలకు అధికారులకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాజిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వైద్యాధికారులు సుమారు 150 మందిని రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.అనంతరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చాలామంది బిజీ అయిపోయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడం లేదన్నారు.ఫలితంగా తక్కువ వయసులోనే బీపీ, షుగర్, థైరాయిడ్, గుండే, కాలేయం తదితర సంబంధించిన వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. నిత్యం వ్యాయామం చేయడం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చునని చెప్పారు. సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహించి వైద్య శిబిరాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.చేడూ అలవాట్లను మానివేయాలని, పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. పట్టణ పారిశుద్ధ్యంలో పారిశుద్ధ కార్మికులు చేసే సేవలు మరువలేనివని, వీరు పారిశుధ్య విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచి ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. కావున ప్రతి ఒక్కరూ వారి సేవలను గుర్తించి వారిని గౌరవించాలని సూచించారు..మున్సిపల్ శాఖ కార్మికుల కోసం వైద్య శిబిరం ఏర్పాటు చేసిన వైద్య సిబ్బందికి కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సమీని, డాక్టర్ శృతిలయ, డాక్టర్ అనిల్, సూపర్వైజర్లు ధనుంజయ, భూషణ్, లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ మల్లికార్జున్, ల్యాబ్ టెక్నీషియన్లు సాజిద్ అలీ,రాము, రియాజ్, ఎస్ టి ఎస్ ఇమ్రాన్, హరీష్, సంతోష్, రమ్య, శంకర్, నాగరాజు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్ర ప్రసాద్, సిబ్బంది అశోక్, మెప్మా సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

# అక్షరాభ్యాసమే ఉజ్వల భవిష్యత్తుకు నాంది

**-జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 13 :** అక్షరాభ్యాసమే ఉజ్వల భవిష్యత్తుకు నాందిగా నిలుస్తుందని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని హుస్సేన్ నగర్ ప్రాథమిక పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసాన్ని జిల్లా విద్యాధికారి రాము ప్రారంభించారు. ప్రతి ఒక్కరికి జీవితము లో ఏది సాధించాలన్న విద్య అతి ముఖ్యమైందన్నారు. ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులను సూచించారు. అలాగే మండలంలోని మొగిలిపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి పలు సూచనలిచ్చారు. కాగా తాను పనిచేస్తున్న పాఠశాలలో తన పిల్లల్ని చేర్పించిన ఉపాధ్యాయుడు రాజేందర్ తో పాటు ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు అ మహేష్, భాగ్యలక్ష్మి, లక్ష్మన్న, శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సాంబశివరావును కలిసిన కిషన్ రెడ్డి



**చురకలు విలేకరి జగిత్యాల టౌన్ జున్ (13) :** జగిత్యాల జిల్లా సిపిఐ 4వ మహాసభలకు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి తో కలిసి వచ్చిన సిపిఐ శాసనసభ పక్ష నేత, కొత్త గూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివ రావు ను జగిత్యాల జిల్లా ప్రజాపక్షం ప్రతినిధి ఎన్నం కిషన్ రెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి జగిత్యాల జిల్లాకు మొదటిసారిగా సిపిఐ మహాసభల కోసం సాంబశివరావు రాగ కిషన్ రెడ్డి కలిసి స్వాగతం చెప్పి జగిత్యాల జిల్లా పోరాటాలకు ఖిల్లా అని వివరించారు.

## కుటుంబంలోని పెద్దలను గౌరవించాలి

**-జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి పి. నీరజ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్నెస్ డేను సిరిసిల్ల పట్టణంలోని ఇందిరాపార్క్ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించామని,జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి పి. నీరజ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాధికా జైస్వాల్ మాట్లాడుతూ వరల్డ్ ఎల్డర్ అబ్యూస్ అవేర్నెస్ డేను ప్రతి సంవత్సరం జూన్ 15న జరుపుకోవడం జరుగుతుందని,కుటుంబంలోని పెద్దలను గౌరవించాలని,వారికి ఏ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.వృద్ధులు ఏదైనా ఇబ్బందులకు గురైతే జిల్లా న్యాయసేవాధికార సంస్థలో సంప్రదించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు శ్రీ.సి.హెచ్.భాస్కర్,శ్రీ ఆడెపు వేణు,పార్క్ నిర్వాహకులు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 13 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ మరియు రొంపికుంట పరిధిలో శనివారం విద్యుత్కు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ ఎన్ అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు ఈ విద్యుత్తు కు అంతరాయం ఏర్పడుతుందని ఆయా సబ్ స్టేషన్లలో మరమతుల దృశ్య ఈ అంతరాయం ఏర్పడుతుందని ఆయన పేర్కొన్నారు. దీంతో కమాన్ పూర్ జూలపల్లి పెంచికలపేట, రొంపిగుంట, గుండారం రాజాపూర్ ,పేరా పల్లి ,సిద్ది పల్లె, నాగారం, గొల్లపల్లి తదితర గ్రామాల్లో ఏర్పడిన ఉందని దీనికిగాను వినియోగదారులు సహకరించాలని కోరారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం బాధాకరం



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 13 :** గుజరాత్ రాజధానిలో అహ్మదాబాద్లో గురువారం జరిగిన విమాన ప్రమాదం అత్యంత బాధాకరమని తెలంగాణ మైనార్టీ రైట్స్ ఫోరం అధ్యక్షుడు మీర్ ఖాజీం అలీ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ విమాన ప్రమాదంలో మృతి చెందిన ప్రయాణికుల ఆత్మకు శాంతి చేకూరాల ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి, ప్రమాద క్షత గాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ప్రమాదంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విచారణ చేపట్టాలన్నారు.

# మున్సిపల్ డివిజన్ల పునర్విభజనలో లోటుపాట్లను సరిదిద్దండి

**-26,28,34,36,,44,45, 47,54 డివిజన్ల విభజన శాస్త్రీయంగా జరగలేదు**

**-బిజెపి నేతల కనుసన్నల్లో టౌన్ ప్లానింగ్ అధికారులు విభజించారు**

**-రాష్ట్ర మంత్రులకు, మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం ఇచ్చిన ఎంఐఎం నేత గులాం అహ్మద్**

**చురకలు ప్రతినిధి,కరీంనగర్, జూన్ 13 :** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇటీవల అధికారులు వెల్లడించిన డివిజన్ల పునర్విభజన అశాస్త్రీయంగా జరిగిందని, ఈ ప్రక్రియలో చాలావరకు లోటుపాట్లు చోటు చేసుకున్నయని వాటిని తక్షణమే సరిదిద్దేలా చొరవ తీసుకోవాలని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను, నూతన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.



ఎంఐఎం పార్టీ పక్షాన తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు రాష్ట్ర మంత్రులకు ఈవినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.డివిజన్ల పునర్విభజన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యంతో, చాలావరకు నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సదరు అధికారుల అవగాహన లేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు.డివిజన్ల డీలిమిటేషన్ పేరుతో మెజారిటీ డివిజన్లలో దళితులు, ముస్లింల ఓట్లను ఒక డివిజన్‌తో మరొక డివిజన్‌కు,సంబంధం లేకుండా ఇండ్లను కలిపేశారని మండిపడ్డారు. దళితులు ముస్లింలు,కార్పొరేటర్లుగా గెలిచి మున్సిపల్‌లో అడుగు పెట్టకూడదనే దురాలోచనతో కొందరు లోప బహిష్టంగా అధికారులు కుట్రలు పన్నుతున్నారని అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.ఎంఐఎం డివిజన్లలో దళితులు,ముస్లింలు మెజారిటీగా ఉన్న డివిజన్లను ముక్కలు చేయడం సమంజసం కాదన్నారు. బిజెపి నాయకుల కనుసన్నల్లో మున్సిపల్ డివిజన్ల పునర్విభజన జరిగినట్లు తమ అనుమానాలు ఉన్నాయని, ఈఅంశాలను పరిశీలిస్తే, తాను చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరుస్తోందని దుయ్యబట్టారు. 26,28,34,36,54, 45, 47,44 డివిజన్లను ఏప్రాతిపదికన ముక్కలు చేశారని, ఇది కేవలం కుట్రతో ఎంఐఎం పార్టీ గెలవకుండా అడ్డుకోవాలన్న ఆలోచన విధానం అమలు చేయడంలో ఏఅధికారుల పాత్ర ఉందో గమనించి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. పాత ప్రాతిపదికనే డివిజన్లను కొనసాగించాల్సిందేనని డిమాండ్ చేశారు.డివిజన్ల పునర్విభజనలో మార్పులు చేర్పులు స్వల్పంగా ఉండటం చూసాము కానీ ఏకంగా ఒక డివిజన్ కు సంబంధించిన ఓట్లను సంబంధంలేని మరో డివిజన్ కు కలపడం వెనుక ఎవరికి లబ్ది చేకూర్చే ఉద్దేశమున్నదో అర్థం చేసుకోవచ్చన్నారు. డివిజన్ల పునర్విభజనపై హైకమాండ్ ఆదేశాలతో అవసరమైతే కోర్టుకు వెళ్లేందుకు ఎంఐఎం పార్టీ వెనుకాడ బోదన్నారు. ఇప్పటికే తమ పార్టీ తాజా మాజీ కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించి పలు అభ్యంతరాలను గత మునిసిపల్ కమిషనర్ కు అందజేశారని చెప్పారు. ఈఅంశాన్ని రాష్ట్ర మంత్రులకు కూలంకషంగా విన్నవించడం జరిగిందని, డివిజన్ల పునర్విభజన పై జరిగిన లోటుపాట్లను, తమ పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీకి వివరిస్తామని, ఎంఐఎం డివిజన్లకు సంబంధించిన అభ్యంతరాలను, పూర్వపరాలను ఆయన దృష్టికి తీసుకెళ్లడానికి త్వరలో హైదరాబాద్ వెళతామని పేర్కొన్నారు. దళితులు ముస్లింల ఓట్లకు తీవ్రంగా నష్టం కలుగుతోందని, దళితులు, ముస్లింలు ప్రజాప్రతినిధులు కావొద్దా అని ప్రశ్నించారు. ఆయా డివిజన్లలో పునర్విభజనలో జరిగిన లోటు పాట్లను సరిదిద్దేవరకు ఎంఐఎం పోరాటం ఆగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై తమకు నమ్మకం ఉందని డివిజన్ల పునర్విభజనలో జరిగిన అభ్యంతరాలను పరిశీలిస్తామని, లోటుపాట్లను సరిదిద్దెల చొరవ తీసుకుంటామని ఇద్దరు రాష్ట్ర మంత్రులు, నూతన మున్సిపల్ కమిషనర్ తమకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# బీజేపీకో హటావో... దేశ్ కో బచావో...

**-ఎర్ర జెండాతోనే హక్కులు సాధ్యం**

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** ప్రజాస్వామ్య విలువలను మంటగలుపుతూ, మతోన్మాధాన్ని పెంచి పోషిస్తున్న నరేంద్ర మోదీ నాయకత్వం లోని బీజేపీ ప్రభుత్వం నుండి దేశాన్ని రక్షించాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఇందుర్తి మాజీ శాసనసభ్యులు చాడ వెంకట్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా సిపిఐ 4 వ మహాసభలకు చాడ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అంబేద్కర్ ముందు చూపుతో భిన్నత్వంలో ఏకత్వం, కుల, మతాలకతీతంగా రాజ్యాంగాన్ని రచిస్తే నేటీ బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అమలు పర్చుడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు కావస్తున్న రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందడంలేదన్నారు. పౌర హక్కుల నాయకులు, ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తున్నారని ఆయన మండిపడ్డారు.మోడీ ప్రభుత్వం కమ్యూనిస్టులను అంతం చేయాలనీ చూస్తోందని దుయ్యబట్టారు.కగారు పేరుతో చేపట్టిన ఆపరేషన్ చేస్తున్నవి



బుటకపు ఎన్ కౌంటర్లేనని, బూటకపు ఎన్ కౌంటర్లపై న్యాయ విచారణ చేపట్టాలని వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు. ఓట్ల కోసం ప్రజల దగ్గర మోకరిల్లిన నాయకులు అధికారం రాగానే హోల్డింగ్ మర్చిపోయి కను మరుగవుతున్నారని ఇదేనా ప్రజా ప్రభుత్వమని చాడ ప్రశ్నించారు.ఎర్ర జెండాతోనే అంగన్వాడీలు,ఆశాలు, ఇతర ఉద్యోగుల హక్కులు సాధించుకున్నారని, సిపిఐ తోనే పేదలకు న్యాయం జరుగుతుందని వెంకట్ రెడ్డి అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు జరుపుకుంటుందని, సుధీర్గ పోరాటాలు చేసిందని పేర్కొన్నారు. విడిపోతే పడిపోతామని తెలుసుకున్న కమ్యూనిస్ట్ లమైన మనం ఇప్పటికైనా ఐక్యమై మోదీ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి గద్దె దించేవరకు పేదల కోసం పోరాటలు చేయాలనీ చాడ పిలుపునిచ్చారు. అంతకుముందు జగిత్యాల టవర్ సర్కిల్ నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ఎర్రసైన్యం ర్యాలీగా తహసీల్ చౌరస్తా మీదుగా జంబీ గద్దె నుండి దేవిశ్రీ గార్డెన్లో జరిగిన మహాసభ కు చేరుకొని సిపిఐ జెండా ఎగురవేసి గీతాలాలపించారు.ర్యాలీ సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకట్ రెడ్డి పాల్గొనగా వెన్న సురేష్ నాయకత్వంలో సాగింది.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, బీడీ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొక్కుల శాంత, సిపిఐ జిల్లా కోశాధికారి ఏండీ ముక్రం, టీజేఎస్జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, జన విజ్ఞన వేదిక రాష్ట్ర నాయకులు ఆముద లింగారెడ్డి, టిఫి జేఏసీ స్టేట్ స్టిరింగ్ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పొన్నం రాజమల్లు, నాస్తిక సంఘం జిల్లా నాయకులు ఉప్పులేటి నరేష్, జిల్లా నాయకులు సుతారి రాములు, ఎన్నం రాధ, ఏద్దండి భూమయ్య, ఇరుగురాల భూమేశ్వర్, మోనుగురి హన్మంతు,వెన్న మహేష్,ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఏండీ అక్రమ్, శ్రీగాధ దేవదాస్, బొల్లె లక్ష్మణ్, కోరుకంటి శ్రీనివాస్, ఉస్మాన్, రాచర్ల సురేష్, మౌలానా,కూన సరస్వతి, మల్లేశం, రాములు, సమీర్, రాంబాబు, రమేష్, దశరథం, ప్రవీణ్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ జిల్లా మహాసభతో ఎరుపెక్కిన జగిత్యాల...**

జగిత్యాల జిల్లా కేంద్రంలో శుక్రవారం జరిగిన జిల్లా 4వ మహాసభలతో జగిత్యాల పట్టణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కింది.పట్టణంలోని వివిధ కూడళ్ళలో సిపిఐ జిల్లా నాయకులు సిపిఐ జెండాలు, తోరణాలు కట్టడం, ఎక్కడ చుసిన కనిపించడంతో ఎర్ర జెండాల మయమైంది.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా టవర్ నుండి మహాసభ ప్రాంగనం వరకు గీతాలు ఆలపించడం,డప్పు చప్పుళ్లతో, సిపిఐ జాతీయ, రాష్ట్ర నాయకులతో పాటు జగిత్యాల జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఎర్ర సైనికులతో జగిత్యాల పట్టణం జాతరను తలపించింది.సిపిఐ, అనుబంధ సంఘాల నాయకుల సహకారంతో సిపిఐ 4 వ జిల్లా మహాసభలు విజయవంతమయ్యాయి.

## గుండారం పాఠశాలలో అక్షరాభ్యాసం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 13 :** కమాన్ పూర్ మండలంలోని గుండారం ప్రాథమికోన్నత పాఠశాల అక్షరాభ్యాసాన్ని శుక్రవారం నిర్వహించారు. నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన విద్యార్థిని,విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గుండారం లోని ప్రభుత్వకళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు చిన్నప్పటి నుండి చదువుకోవడం ఒక అలవాటుగా మార్చుకోవాలని, అక్షరాభ్యాసం శ్రీకారం తో మొదలైన వీరి విద్య చక్కగా కొనసాగాలని చదువుల తల్లిని కోరుకుంటున్నానని తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి, ఉపాధ్యాయులు రాజు సత్యనారాయణ, మునేష్, సంతోష్ కుమార్, తన్వీర్ సుల్తానా, ఉమామహేశ్వరి మరియు అంగన్వాడీ టీచర్ శ్రీమతి శివనాగాంజలి విద్యార్థుల చేత అక్షరాభ్యాసం చేయించారు స్వీట్లు పంపిణీ చేశారు.

## ఘనంగా యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ పట్నాలు

**-సౌడాలమ్మను దర్శించుకున్న కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 13 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో సౌడాలమ్మ పట్నాలు బోనాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ కేకే మహేందర్ రెడ్డి గారు పాల్గొన్నారు.ఆయన సౌడాలమ్మను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.అక్కడ ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య, రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి,నాయకులు,కొండాపురం బాల్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బండారి బాల్రెడ్డి డైరెక్టర్లు కృష్ణారెడ్డి,గుల్లపెల్లి లక్ష్మారెడ్డి,మెండే శ్రీనివాస్ యాదవ్,రాజిరెడ్డి గొల్లపల్లి మల్లేశం,రవి గుప్తా,యాదవ సంఘం సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 13 :** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూర్(8వ డివిజన్)లోని మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం అలుగునూరులోని మున్నూరు కాపు సంఘ భవనంలో జరిగిన సర్వసభ్య సమా వేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇట్టి సంఘం నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా చిందం మల్లేశం, ఉపాధ్యక్షులుగా చిందం సంపత్, గౌరవ అధ్యక్షులుగా చిందం మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా చిందం మహేష్, సహాయ కార్య దర్శిగా కోమటిరెడ్డి రమేష్, కోశాధికారిగా సల్ల కిష్టయ్య, ముఖ్య సలహాదారులుగా చిందం లింగయ్య, పురంశెట్టి అనోహర్, ఈరుపాటి రాజయ్య, చిందం చంద్రయ్య, కార్యవర్గ సభ్యులుగా చిందం మల్లేశం, చిందం కరుణాకర్, సల్ల కనకయ్య, చిందం శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నికపై ప్రజాప్రతినిధులు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# అంగన్వాడి సెంటర్లకు చిన్నారులను పంపించాలి



**చురకలు విలేకరి, బీర్ పూర్, జూన్ 13 :** ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు ఫ్రీ స్కూల్ విద్యుత్ తో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నటువంటి అంగన్వాడి కేంద్రాలకు చిన్నారులను పంపించాలని ధర్మపురి సిడిపిఓ వాణిశ్రీ పిలుపునిచ్చారు. శుక్రవారం అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ధర్మపురి ప్రాజెక్ట్ సిడిపిఓ వాణిశ్రీ ఆధ్వర్యంలో తుంగూరు అంగన్వాడి సెంటర్స్ లో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ వాణిశ్రీ మాట్లాడుతూ మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల లోపు విద్యార్థులకు ప్రీస్కూల్ విద్యా విధానం ద్వారా పిల్లలకు 80శాతం వారి బ్రెయిన్ డెవలప్ అవుతుందనీ తెలియజేశారు. రెండున్నర సంవత్సరాలు నిండిన పిల్లలని అంగన్వాడీ కేంద్రాలకు అలవాటు చేయాలని మదర్స్ని కోరారు. అనంతరం సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమయపాలన పాటిస్తూ తల్లుల యొక్క సలహాలను కూడా తీసుకొని వారు అంగన్వాడి సెంటర్లో పరిశుభ్రతను పాటిస్తూ ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచుకునేందుకు పిల్లల అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. పూర్వ ప్రాథమిక విద్యలో ఉన్నటువంటి సిలబస్ లో వున్న అంశాల గురించి వివరించారు. ప్రీస్కూల్ గురించి కొద్దిగా తెలుసుకున్న తల్లులందరూ తప్పకుండా అంగన్వాడి సెంటర్లకి తమ పిల్లలందరినీ పంపిస్తామని వాళ్లు తీర్మాణం చేశారు. ఎంఈఓ నాగభూషణం, స్కూల్ టీచర్స్ హేమలత, రజిత, జనార్ధన్, నారాయణరెడ్డి, అక్షయ్ ,వివో సభ్యులు, అంగన్వాడీ టీచర్స్ రమ, లక్ష్మి, విజయ లక్ష్మి ,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అభివృద్ధికి నిధుల మంజూరు హర్షణీయం

**-ప్రజా అభిప్రాయం మేరకే అభివృద్ధి పనులు**

**-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్**



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 13 :** రాయికల్ పట్టణ మున్సిపాలిటీ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షణీయమని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని అంగడి బజార్లో మున్సిపాలిటీల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పడ్డ 18 మున్సిపాలిటీల అభివృద్ధికి అర్బన్ లోకల్ బాడీ పథకం కింద 270 కోట్లు నిధులను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. కాగా రాయికల్ మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులను మంజూరు చేశారన్నారు. గత ప్రభుత్వం రాయికల్ మున్సిపాలిటీ కేటాయించిన 25 కోట్ల నిధులను ప్రణాళిక లేకుండా పనులు చేపట్టారని విమర్శించారు. ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలే తప్ప అవసరంలేని పనులు చేపట్టడంతో నిధులు దుర్వినియోగం అయ్యా అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన 15 కోట్ల నిధులను ప్రజా అభిప్రాయం మేరకు అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, మహిళ అధ్యక్షురాలు తాటిపాముల మమత, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మ్యాకల అనురాధ, షర్మిల, లత, నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి, బాపురపు నర్సయ్య, ఎద్దండి దివాకర్, బత్తిని భూమయ్య, వాసం దిలీప్, షాకీర్, కడకుంట్ల నరేష్, మున్ను, షంషీర్, అశోక్, మోబిన్, రాకేష్ నాయక్, రాజేష్, సంతోష్, నరసింహారెడ్డి, రాజారెడ్డి, ఆనందం, లక్ష్మీనారాయణ, రవి, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రాలు బలోపేతానికి కృషి చేయాలి



**చురకలు విలేకరి, కోరుట్ల, జూన్ 13 :** అంగన్ వాడీ కేంద్రాలు బలోపేతానికి అంకిత భావంతో కృషి చేయాలని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని రవీంద్ర రోడ్ ఖాజీపుర 2లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ మాట్లాడుతూ అన్ని అంగన్ వాడి కేంద్రాల్లో మొక్కలు నాటుదామని, విత్తనాలు వేద్దాం కిచెన్ గార్డెన్లను పెంపొదిద్దామన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీటుగా పిల్లలకు విద్యా బోధన అందించాలని సూచించారు. అంగన్ వాడీల బలోపేతం చేసేలా మూడు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలని అందరిని కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు ఆమె అవగాహన కల్పించారు. అంగన్ వాడీ కేంద్రాలను రూపుదిద్దడానికి ప్రభుత్వ%శీ% అన్ని రకాల సౌకర్యాలు టాయిలెట్స్, వాటర్ సరఫరా, కరెంటు ప్రీస్కూల్ మెటీరియల్ యూనిఫామ్స్ సప్లై చేయడానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, పిల్లల తల్లులకు ప్రీస్కూల్ విద్యపై అవగాహన కల్పించారు. ఆటపాటలతో కూడిన విద్య చెబుతున్నామని సీడీపీఓ కాశ్ పాక మణెమ్మ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి, అంగన్ వాడీ టీచర్ జి. రాజమణి, ఆయా గంగాభవాని, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యం



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 13 :** ఒత్తిడి లేని విద్య ప్రభుత్వ పాఠశాలలోనే సాధ్యమవుతుందని మండల పంచాయతీ అధికారి సుష్మ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం కుమార్ పెల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల బడిబాట కార్యక్రమంలో భాగంగా ఒకటవ తరగతిలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాల గురించి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం సుశిక్షితులైన ఉపాధ్యాయులను కేటాయించిందని సూచించారు. విద్యార్థుల సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి సర్కారు బడిలోనే జరుగుతుంది అని అన్నారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయులు కడ కుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ, కడకుంట్ల వినోద్, పంచాయతీ సెక్రటరీ రాజేష్, అంగన్వాడీ కార్యకర్త పద్మావతి, కారోబార్ రాజేందర్ పాల్గొన్నారు.

## మహిళ హత్య కేసులో నిందితులకు జీవితఖైదు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మోరపల్లి గ్రామ శివారులోని చెరువులో ఓ మహిళ మృతదేహాన్ని 2022 జూన్ 8న గ్రామస్తులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మృతి చెందిన మహిళ మల్యాల మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన అంజలిగా గుర్తించి కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేయగా అంజలిని ఆమె భర్త కోట్ల రాజశేఖర్, అతని స్నేహితుడు ఆడువాల నరేష్ పథకం పన్ని గొంతు కోసి హత్య చేసి చెరువులో పడేసినట్లు నిర్ధారించారు. నిందితులైన కోట్ల రాజశేఖర్, ఆడువాల నరేష్ లను కోర్టులో హాజరుపర్చగా కేసును విచారించిన న్యాయమూర్తి నారాయణ నిందితులైన ఇద్దరికి జీవిత ఖైదు, ఒక్కరికి రూ. 15వేల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితులకు శిక్షపడటానికి కృషి చేసిన ఏపిపి మల్లేశం, విచారణాధికారులు వై.కృష్ణకుమార్, ఎస్ఐ అనిల్, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ నరేష్, సిఎంఎస్ కానిస్టేబుల్ రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## అర్బన్ హౌసింగ్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలి

**-జిల్లా కలెక్టర్కు లేఖ రాసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** జగిత్యాల మున్సిపాలిటీలో విలీనమైన నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీలో ప్రభుత్వ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం మాజీ మంత్రి జీవన్ రెడ్డి జిల్లా కలెక్టర్కు లేఖ రాశారు. ఇటీవలే నూకపెల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని ప్రభుత్వం జగిత్యాల మున్సిపల్లో విలీనం చేయగా, జగిత్యాల పట్టణానికి 3500 కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నాయని, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైనందున న్యాక్ భవనంలో ఉప్పల్ ప్రైమరీ స్కూల్ను ఏర్పాటు చేసి సిబ్బందిని నియమించి పాఠశాలను ప్రారంభించాలని లేఖలో కోరారు.

## విమాన ప్రమాద ఘటనపై మైనార్టీ నాయకుల సంతాపం



**చురకలు విలేకరి, రాయికల్, జూన్ 13 :** అహ్మదాబాద్లో చోటుచేసుకున్న విమాన ప్రమాద ఘటనపై రాయికల్ పట్టణ మైనార్టీ నాయకులు శుక్రవారం సంతాపం తెలిపారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ నుండి లండన్ బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానం గురువారం కూలిపోయింది. మధ్యాహ్నం 1:30 నిమిషాలకు టేకప్ అయిన విమానం అంతలోనే ఎయిర్ పోర్టుకు దగ్గరలోని మేఘాని నగర్లో జి జె వైద్య కళాశాల వసతి గృహంపై పడిపోయింది. ఈ ప్రమాదంలో 268 మంది తమ ప్రాణాలను కోల్పోయారు. వారి ఆత్మ శాంతి కలిగేలా మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమైనార్టీ ఉపాధ్యక్షుడు నాయకులు షాకీర్, మహమ్మద్ అబ్దుల్ అస్లం, మొహమ్మద్ సాబీర్, మదిన, మసీద్, ఆఫీస్, సద్దాం హుస్సేన్, ఇర్ఫాన్ అలీ, మహమ్మద్ షాకీర్, ఆమీర్, అల్మాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 13 :** మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందజేయాలని తహసీల్దార్ గుగ్గిల రమేశ్ సూచించారు. శుక్రవారం మండలంలోని రత్నాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ నాయబ్ తహసీల్దార్ శ్రీనివాస్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కోడిగుడ్లలతో పాటు కేంద్రంలోని పరిసరాలను, ఆటవస్తువులను పరిశీలించి పలు సూచనలిచ్చారు.

# మతం పేరుతో ప్రజల్లో బీజేపీ చిచ్చు పెడుతోంది

**-దళారుల చేతుల్లో దేశ సంపద**
**-ఎర్రజెండా లేకుండా చేయడం మోదీ వల్లకాదు**
**-పేదలకు అండ..ఎర్ర జెండా**
**-సిపిఐ శాసనసభపక్ష నేత కూనంనేని సాంబశివరావు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 13 :** అన్న తమ్ముళ్ల కలిసి ఉంటున్న దేశ ప్రజల్లో మతం పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చిచ్చు పెడుతోందని కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ శాసనసభ పక్షం నేత కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. శుక్రవారం జగిత్యాల జిల్లా సిపిఐ 4వ మహాసభలు జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అధ్యక్షతన దేవిశ్రీ గార్డెన్లో జరుగగా సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు,సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాంబాశివరావు మాట్లాడుతూ మతం పేరుతో ఎన్నికల్లో ఓట్లు దండుకుని ప్రజలకు మంచి చేయడంలో బీజేపీ విఫలమైందన్నారు. దేశం సంక్లిష్ట పరిస్థితుల వల్ల అంతర్గత ప్రమాదంలో పడిందన్నారు. కమ్యూనిస్టులు బలపడితే దేశం బలపడుతుందని స్పష్టం చేశారు. ప్రజల సంపాదన ఎటు పోతోందని, కష్టానికి ప్రతిఫలం లభించడం లేదని, దేశ సంపద కొద్ది మంది చేతుల్లోనే ఉందని, ఆధాని, అంబాని, టాటా, బిర్లా వంటి పెట్టుబడి దారుల గుత్తధిపత్యంలో ఉందని ప్రధాని నరేంద్ర మోదీ దళారుల కొమ్ముకాస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. సంపదలో అసమానాథలు న్నాయని ఎమ్మెల్యే అన్నారు. బీజేపీ 11 ఏళ్ల పాలనలో దేశంలో పేదరికం పోయిందని కేవలం 5 శాతం మాత్రమే పేదలున్నారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసిందని పేర్కొంటూ ఆకలి చావుల్లో భారత దేశం 101 స్థానంలో ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించడన్ని చూస్తుంటే ఇవి బూర్జువా పార్టీల కొమ్ము కస్తున్నాయని ధ్వజమేత్తారు. రోజుకు 250 రూపాయల కంటే ఎక్కువ సంపాధించే వారు పేదవారని రోజుకు 30లోపు సంపాదిస్తే పేదవారని ,నెలకు 7500లతో కుటుంబం తిండి, ఇళ్ళు,పిల్లలు, చదువులు, ఆరోగ్యానికి ఏం చేస్తారని, బీజేపీ ధగాకోరు విధానలతో ప్రజలను మోసం చేస్తుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వరాజ్యం సిద్ధించి 78 ఏళ్ళు పూర్తయినా రేషన్ కార్డులు ఎందుకని సాంబాశివరావు ప్రశ్నించారు. సిపిఐ పేద వారికీ సమన్యాయం చేయడానికి పని చేస్తుందని ఇది బూర్జువ పార్టీలకు నచ్చడంలేదని, దున్నే వాడొకడు... తినే వాడు మరొకరు,త్యాగాలు ఒకరివి... భోగాలు మరొకరివని కూనంనేని వ్యాఖ్యనించారు. కమ్యూనిస్టులు పేదల పక్షాన పోరాటం చేస్తున్నారని చెప్పారు. 1952 నుంచి లో సాయుధ పోరాటలు చేసిందని,నిజాం నవాబ్లను వెళ్లగొట్టడానికి, దున్నెవాడికే భూమి కావాలని సిపిఐ తుపాకీ పట్టిందని, తధనంతరం ప్రజా బలాన్ని పెంచుకుని ఎన్నికల్లోకి వెళ్లడంతో తుపాకీని వదిలిపెట్టామ్మన్నారు. పేదలకోసం జైలుకెళ్లిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని కార్మికులు, కర్శకుల కోసం, కష్టాలు, త్యాగాలు మనవేకథాని పేర్కొన్నారు. మావోస్టులను చంపొద్దని, ఆపరేషన్ కగార్ ను రద్దు చేయాలని పోరాడుతుంది సిపిఐ అని అన్నారు. ఎర్ర జెండాకు గొప్ప చరిత్ర ఉందని, మనిషి ఉన్నంత కాలం ఎర్ర జెండా ఉంటుందని చెబుతూ ఎర్ర జెండాను లేకుండా చేయడం ప్రధాని మోదీ కాదు కథా ఆయన అబ్బా, తాత వల్ల కూడా కాదని సాంబాశివ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎర్ర జెండా లేని దేశం, ఖండ ఉండదని పేర్కొంటూ ఎర్ర జెండా లేకుండా చేస్తామన్న నాయకులు కలగర్భంలో కలిసి పోయారని తెలిపారు. దేశాన్ని కాపాడేది సైనికులైతే.. సమాజాన్ని కాపాడేది కమ్యూనిస్టులని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కమ్యూనిస్టుల్లో మార్పు రావాలని,దీన్ని బతికించుకోవాలంటే ఎర్ర జెండా ఒక్కటవ్వాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎన్ని ఇబ్బందులున్నా పార్టీ నిర్మాణం కోసం 3ఏళ్లకో సారి మహాసభలు నిర్వహించుకుంటామని, సిపిఐ వంద ఏళ్ళు పూర్తి కావస్తుందని ఖమ్మంలోఐదు లక్షల మందితో రాష్ట్ర మహాసభ నిర్వ హించి తెలంగాణాలో సత్తా చాటాలన్నదే ముఖ్య ఉద్దేశమన్నారు. 5రోజుల పాటు జాతీయ మహాసభలు నిర్వహించి దేశంలో బీజేపీ పాలన పట్ల, కాంగ్రెస్, సిపిఎం పార్టీల పట్ల ప్రజలు ఏమనుకుంటున్నారని పార్టీల స్వభా వాన్ని అంచనా వేస్తామన్నారు. సిపిఐ కోసం, పార్టీ చేస్తున్న కార్యక్రమాలను, చరిత్రను వివరిస్తూ రోజుకు ఒక గంట పని చేయాలనీ మహాసభకు హాజరైన మహిళలను సాంబశివరావు కోరుతూనే ఎర్ర జెండా లేకుంటే మానవ సమాజం దిక్కులేనిధి అవుతుందాన్నారు.

**శాసనసభలో పార్టీ గొంతు వినిపిస్తున్నా...**

తెలంగాణ శాసనసభలో సిపిఐ నుండి ఒక్కడినే ప్రాతినిద్యం వహిస్తున్న పార్టీ గొంతు వినిపిస్తున్నానని కొత్తగూడెం సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు పేర్కొన్నారు. తెలంగాణలో మన పార్టీ బలపడాలని కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నప్పటికి కార్మిక ,కర్శకులు,పేదలకోసం మాట్లాడుతున్నాని స్పష్టం చేశారు. రాష్టంలో ఉద్యోగులు, కార్మికులు, కర్షకుల కోసం కాంగ్రెస్తో సిపిఐ పొత్తు ధర్మం పాటిస్తూనే హక్కులు సాధిస్తు న్నామని ఎమ్మెల్యే తెలిపారు. సిపిఐ నాయకులు పార్టీలు మారితే పెద్ద పదవులు పొందేవారని చెబుతూ ఎర్రజెండా నీడలోనే పేదలకోసం బ్రతుకుతూన్నామని, చనిపోతే ఎర్ర జెండా కప్పాలని కోరుకుంటూ న్నామని చెప్పారు. సిపిఐ జాతీయ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి పార్టీ మారితే ముఖ్యమంత్రి అయ్యేవారని కాని ఆయన పేదలకోసమే ఎర్ర జెండా నీడలోనే ఉన్నారని గుర్తు చేశారూ. సిపిఐ నాయ కులు త్యాగలకు మారుపేరుగా నిలుస్తారని పేర్కొన్నారు.

# నకిలీ స్వామీజీల అరెస్టు

**-వివరాలు వెల్లడించిన కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్**

**చురకలు ప్రతినిధి, కరీంనగర్, జూన్ 13 :** అనారోగ్యంతో బాధ పడుతున్న తల్లిదండ్రులను కాపాడుకోవాలనుకున్న ఓ తనయుడిని భయాందోళనకు గురిచేశారు నకిలీ స్వాములు. ఇంట్లో ఉన్న గుప్త నిధులు ఉన్నాయని వాటిని వెలికి తీయనట్టయితే పేరెంట్స్ చనిపోతారంటూ హెచ్చరించి మోసాలకు పాల్పుడుతున్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు నిందితులను అరెస్ట్ చేశారు. కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాష్ అందించిన వివరాల ప్రకారం... కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీరాముల పల్లికి చెందిన గజ్జి ప్రవీణ్ అనే యువకుడి తండ్రి ఆర్టీసీ డ్రైవర్ కాగా రోడ్డు ప్రమాదంలో కాలు విరగగా, అతని తల్లి కూడా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. దాదాపు 15 రోజుల క్రితం గజ్జి ప్రవీణ్కు ఓస్వామి పరిచయం అయి అతని పరిస్థితి తెలుసుకుని భయాందోళనకు గురి చేశాడు. ఇంటి ఆవరణలో క్వింటాలు వరకు బంగారం ఉందని,పూజలు చేసి బంగారాన్ని బయటకు తీయనట్టయితే తండ్రి ప్రాణానికే ముప్పు వాటిల్లుతుందని, నెల రోజుల్లో ఆయన చనిపోతాడని ఆస్వామి ప్రవీణ్ను హెచ్చరించాడు. దీంతో భయపడిపోయిన ప్రవీణ్ స్వామి చెప్పినట్టుగా నడుచుకునేందుకు నిర్ణయించుకున్నాడు. ఇదే అదనుగా భావించిన ఆ స్వామి బంగారం బయటకు తీసేందుకు పూజలు చేయాల్సి ఉంటుందని చెప్పి విడుతల వారిగా రూ. 15.30 వేల నగదు ప్రవీణ్ నుండి వసూలు చేశాడు. ఓ రోజున పూజా సామాగ్రి తీసుకుని వచ్చిన స్వామి ఇంటి సమీపంలో ఓ గొయ్యిని తవ్వి ఏవేవో పూజలు చేసినట్టుగా నటించాడు.



అనంతరం ఓ డబ్బా బయటకు తీశానని అందులో కిలో బంగారం ఉంటుందని పూజ గదిలో ఉంచాలని సూచించారు. అనంతరం ఇంకా తమకు డబ్బు కావాలని లేనట్టయితే ప్రవీణ్ తండ్రిని చంపి అక్కడే పాతి పెడతామని బెదిరిస్తూ మరిన్ని డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో గజ్జి ప్రవీణ్ వారు అడిగినంత నగదు చెల్లించేందుకు అప్పులు చేసి ఆ స్వామికి ముట్టజెప్పాడు. నకిలీ స్వామితో పాటు మరి కొంత మంది కలిసి తనను ఛీటింగ్ చేస్తున్నారని గమనించిన గజ్జి ప్రవీణ్ కొత్తపల్లి పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు చంద్రగిరికి చెందిన ఈర్నాల రాజు, అగ్రహారంకు చెందిన మిరియాల దుర్గయ్య, చీర్లవంచకు చెందిన పెను గొండ రాజు, చల్ల అజయ్, ఈర్నాల సతీష్ లు ఓ ముఠాగా ఏర్పడి ఇలాంటి దందాలకు పాల్పడుతున్నారని పోలీసుల విచారణలో తేలింది. ఈ కేసు పరిశోధనలో కీలకంగా వ్యవహరించిన కరీంనగర్ రూరల్ సీఐ ఏ నిరంజన్ రెడ్డి, కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి, కరీంనగర్ రూరల్ ఏఎస్సై లక్ష్మారెడ్డిలను సీపీ గౌస్ ఆలం, ఏఎస్పీ శుభం ప్రకాష్లు అభినందిం చారు. పూజలు చేస్తామని చెప్పి మోసాలకు పాల్పడుతున్న వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని ఏఎస్పీ సూచించారు. ఇలాంటి వారి విషయంలో అప్రమత్తంగా ఉండాలని వీరి బాధితులు ఉన్నట్టయితే పోలీసులను సంప్రదించాలన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికే భూభారతి



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 13 :**

ఎండపల్లి మండల కేంద్రంలోని ఎండపల్లి,రాజారాంపల్లి గ్రామంల భూ భారతి రెవెన్యూ సదస్సును మండల తహసీల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ యజమానులు, రైతులు తమ భూమి పట్టా రికార్డులలో ఏమైనా తప్పులు ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో పేర్లు నమోదు కాకపోయినా, ఎలాంటి భూ సమస్యలు ఉన్నా రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులను పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యు.నరేష్ కుమార్, ఆర్ఐ టీ.అన్వేష్,గ్రామ పంచాయతీ కార్యదర్శి లు ప్రభాకర్,శ్రీకాంత్ రెడ్డి,రెండు గ్రామాల ప్రజలు,రైతులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కూనంనేనికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వినతి



**చురకలు విలేకరి, జగిత్యాల, జూన్ 13 :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్ లో సిపిఐ జిల్లా మహాసభలకు మఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావుకు జగిత్యాల జిల్లా ఎన్హెచ్ఎం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల శుక్రవారం తమ సమస్యలు పరిష్కరించాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలు బాలె పద్మ మరియు బత్తిని రాధలు కలిసి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఉద్యోగులు కల్పించే సౌకర్యాలు తమకు కల్పించాలని వినతిపత్రం లో పేర్కొన్నారు మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవు ఇవ్వాలని పెండీంగ్ లో ఉన్న పిఆర్సి 7 నెలల ఏరియల్ బకాయిలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు ,సంతోష్ , తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత



**చురకలు విలేకరి, ఎండపల్లి, జూన్ 13 :** ఎండపల్లి మండలంలోని అంబారిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను శుక్రవారం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో నరేష్, తహసీల్దార్ ఎడ్ల అనిల్కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక, ఆధ్వర్యంలో అంబారిపేట గ్రామంలోని 39మంది లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గౌతమి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ గొల్ల తిరుపతి,సింగిల్ విండో మాజీ ఛైర్మన్ పొనుగోటి రాంమోహన్ రావు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదారి రమేష్, సింగతి వెంకటస్వామి, గాజుల విజయ్ గెల్లు శ్రీనివాస్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి,పోలోజు శ్రీనివాస్, సింగతి శ్రీనివాస్,గుర్రాల శ్రవణ్ రెడ్డి బోడకుంటి రాజయ్య, మన్నె జితేందర్, ముచ్చర్ల కొమురయ్య,దుర్గయ్య, లక్ష్మణ్, మేడి మల్లేష్, శ్రీరాముల గంగయ్య,పొట్ల శంకరయ్య,తదితరులు పాల్గొన్నారు.